విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

సోమవారం 8 సెప్టెంబరు, 2025 4 పేజీలు

అవార్డులు పొందిన ఉపాధ్యాయులను సత్కరించిన ఎమ్మెల్సీ

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు: నెల్లూరు రాంజీ నగర్ ఆఫీస్‌లో ఏపీ వైస్సార్‌టీయూ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ, ఉపాధ్యాయిని అవార్డులు పొందిన జిల్లా మహిళా వైస్సార్ టీయూ అధ్యక్షురాలు ఎన్ శ్రీలత గని, వైఎస్ఆర్టిఏ సీనియర్ సభ్యులు కెవి రమణారెడ్డిని, వైఎస్ఆర్టిఏ ట్రెజరర్ యానాదిరెడ్డిలకు తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అభినందనలు తెలియజేసి సత్కరించారు. ఉపాధ్యాయ వృత్తిలో వారు మరింత ఉన్నత స్థాయిలో రాణించాలని చంద్రశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు.

ఏపీ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎంప్లాయిస్

సమస్యలు తక్షణం పరిష్కరించాలి: దామ అంకయ్య

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం ఆదివారం రామకోటయ్య భవన్ నందు జరిగింది ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు దామ అంకయ్య, సుధాకర్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యామాల మధు, ఏఐటీయూసీజిల్లా గౌరవాధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి శంకర్ కిషోర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సభకు రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు దామ అంకయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ కి యాజమాన్యానికి కుదిరిన ఒప్పందం ప్రకారం ఏడు సంవత్సరాలు నిండిన తాత్కాలిక ప్లాంటేషన్ వాచర్స్ యొక్క క్రమబద్ధీకరణ వెంటనే పూర్తి జరపాలని, తెలంగాణ రాష్ట్రంలో ఇస్తున్న విధంగా ఐదు సంవత్సరములు పూర్తి చేసిన వారిని వెంటనే క్రమబద్ధీకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని ఈ సందర్భంగా డిబేట్ చేశారు అలాగే క్రమబద్ధీ కరించి పనిలో తేడా లేకున్నా క్రమబద్ధీకరించిన వాచర్స్ కు నెల జీతం 26,450/- పొందుతుండగా తాత్కాలికంగా పనిచేస్తున్న వారికి 15,522/- మాత్రమే చెల్లిస్తున్నారని కనుక దీని పై వెంటనే చర్యలుతీసుకొని జీతాలలో వ్యత్యాసం లేకుండా అందరికీ ఒకే విధంగా 26,450/- రూపాయలు జీతం ఇవ్వాలని అదేవిధంగా విధి నిర్వహణలో అవసరమైనబూట్లు, యూనిఫారంలు వెంటనే అందరికీ అందజేసే విధంగా చర్యలు చేపట్టాలని అలాగే ఆరోగ్యపరమైన విషయంలో ఆర్థికపరమైన అంశాలు అందరికీ ఒకే విధంగా ఉండేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇలా కానిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా దీనిపైన పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

సోమిరెడ్డి నా బిడ్డకు ప్రాణం పోసారు

విశాలాంధ్ర– ముత్తుకూరు: సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో తన బిడ్డ నేడు ఆరోగ్యంగా ఉందని మండలంలోని వల్లూరు పంచాయతీ, బండ్ల పాలెం గ్రామానికి చెందిన తుమ్మల అనూష శోభన్ దంపతులు తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ తన కుమార్తె తుమ్మల సంధ్య కు పది సంవత్సరాలు అన్నారు. అయితే ప్రస్తుతం అంతు పట్టని వ్యాధితో మా పాప బాధపడుతూ ఉండడం ఎన్ని పరీక్షలు చేసిన వ్యాధి నిర్ధారణ కాకపోవడం వంటివి జరగడంతో తాము ఆర్థికంగా ఇబ్బందులను పడుతున్నందున మా పాపకు సరైన వైద్యం చేయించ లేక ఇబ్బంది పడుతుండే వారమన్నారు. తిరుపతిలో పిల్లల హాస్పిటల్ లో కూడా చూపించడం జరిగిందన్నారు. అయితే ఊపిరితిత్తులలో క్యాన్సర్ గడ్డ ఉందని నిర్ధారించడంతో తాము పాప బతకదేమో అన్న ఆలోచనలో పడిపోయామన్నారు. ఈ విషయంపై స్థానిక టిడిపి నాయకులు పల్లికొండ సీనయ్య ను సంప్రదించగా ఆయన తమను సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వద్దకు తీసుకొని వెళ్లడం జరిగింది అన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తమ పాపను పరిశీలించాక వెంటనే హైదరాబాదులోని నందమూరి బాలకృష్ణ బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌కి పంపించడం జరిగిందన్నారు. ఆ గడ్డను తొలగించేందుకు అవసరమయ్యే నాలుగున్నర లక్షల రూపాయలను బాలకృష్ణని అడిగి సోమి రెడ్డి చంద్రమోహన్ రెడ్డి సర్దుబాటు చేయించారన్నారు. దీంతో పూర్తిగా నయం అయిందని, అయితే రెండు సంవత్సరాల పాటు టాబ్లెట్స్ వాడాల్సిన పరిస్థితి ఉందన్నారు. నెలకు 70 వేల రూపాయల విలువ కలిగిన టాబ్లెట్స్ ఈ పాపకు వాడాల్సి ఉందన్నారు. బాలకృష్ణ తమకు రెండు నెలల్లో సరిపడా టాబ్లెట్స్ ఇచ్చారని, ప్రస్తుతం ఒక నెలకు సరిపడా టాబ్లెట్స్ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారం వల్లే తన బిడ్డ బతికిందని ఆయనకు జన్మజన్మలు రుణపడి ఉంటామని ఆ దంపతులు తెలిపారు.

విలువలతో కూడిన విద్యా బోధన చేయండి

- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు: నేటి విద్యార్థులే రేపటి దేశ భవిషత్తు అని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిఅన్నారు. బుచ్చిరెడ్డి పాళెంలో వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్ భూమి పూజ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో మొట్టమొదటి సీబీఎస్ఈ సిలబస్ తో విద్యా బోధన చేసేవివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్ భూమి పూజ తన చేతుల మీదుగా జరపడం చాలా సంతోషంగా వుందన్నారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో 35 సంవత్సరాలుగా నాణ్యతా ప్రమాణాలతో విద్యాబోధన చేసే వివేకానంద స్కూల్ గత విద్యా సంవత్సరంలో 130 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తే రాస్తే అందులో 127 మంది అత్యుత్తమ మార్కులు పాస్ అయ్యారన్నారు. ప్రయివేటు విద్యా రంగంలో 1991 నుంచి మంచి అకడమిక్ ట్రాక్ రికార్డ్ వుందన్నారు. నిజమైన విద్య అంటే జ్ఞానం విలువలని ఈ రెండు కలిసినప్పుడు మాత్రమే సమాజానికి ఉపయోగపడే పౌరులు తయారవుతారన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు నేర్పాలని వివేకానంద స్కూల్ యాజమాన్యానికి సూచించారు. వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్‌లో విద్య నభ్యసించే విద్యార్థినీ, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. కష్ట పడి చదివి గురువులకు, తల్లి తండ్రులకు మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి విద్యార్థులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, బుచ్చి మున్సిపల్ ఛైర్మన్ మోర్ల సుప్రజ, ఎఎంసి ఛైర్మన్ బెజవాడ గోవర్ధన్ రెడ్డి, టిడిపి బుచ్చి మండల అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు,టిడిపినాయకులు కోడూరుకమలాకర్ రెడ్డి,యర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, తేజా డెవలపర్స్ అధినేత శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం

- చిత్తూరు జిల్లా నిర్మాణంలో ఆయన పాత్ర అమోఘం
- రాష్ట్ర విభజన నిర్ణయాల్లో ప్రధాన భూమిక
- సుధాకర్ రెడ్డి మరణం అభ్యుదయ, ప్రజాస్వామ్య వాదులకు లోటు
- సమిష్టిగా ఆయన ఆశయాలను కొనసాగిద్దాం
- సంస్మరణ సభలో వక్తల ఉద్ఘాటన

సీపీఐ సీనియర్ నేత, జాతీయ నాయకుడు కీ.శే.సురవరం సుధాకర్ రెడ్డి బహుముఖ ప్రజ్ఞశాలి అని, ఆయన జీవితంలో ఎన్నడూ నిత్య విద్యార్థి గానీ ఉండేవారని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. మాజీ ఎంపీ, సిపిఐ సీనియర్ నాయకులు సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభను ఆదివారం తిరుపతి బైరాగిపట్టెడలోని గంధమనేని శివయ్య భవనంలో నిర్వహించారు. ఈ సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి అధ్యక్షుడిగా వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రామానాయుడు, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు తదితరులు హాజరయ్యారు. - విశాలాంధ్ర-తిరుపతి

సుధాకర్ రెడ్డి పోరాట పటిమ అజరామరం

మాజీ ఎంపి సురవరం సుధాకర్ రెడ్డి పోరాట పటిమ అజరామరం. ఆయన అంతర్జాతీయ, జాతీయ సామాజిక, ఆర్థిక అంశాలపై పట్టున్న వ్యక్తి. ఏ అంశంపైనైనా అనర్గళంగా మాట్లాడగలిగే మేధావి. ఆయన ప్రసంగాలు ఆకట్టుకునేవి గానూ, ఆలోచింపజేసేలానూ ఉండేవి. సుధాకర్ రెడ్డి ప్రసంగాలకు ఆనాడు ఆకర్షితులైయ్యే వాళ్ళం. ఆయనతో దగ్గర సంబంధాలు లేకపోయినా నాయకుడిగా ఆయన చేసిన కృషి మరచిపోలేనిది. మహానాయకుడు సుధాకర్ రెడ్డి మరణం ఎన్నటికి తీరనింది.

- డాక్టర్ టి.జనార్ధన్, సిపిఐ చిత్తూరు జిల్లా సహాయ కార్యదర్శి

ఆయన ఉపన్యాసాలు ఆలోచింపజేస్తాయి..

సురవరం సుధాకర్ రెడ్డితో కలిసి వున్న మధురానుభూతి ఎప్పటికి మరువలేనిది. ఆయన ఏ అంశంపైనైనా అనర్గళంగా మాట్లాడ గలడు. ఆయన ఉపన్యాసం ఆకట్టుకోవడంతో పాటుగా ఆలోచింపజేసేవి. విద్యార్థి సంఘాల్లో పనిచేస్తున్న సమయంలో అనేక అంశాల్లో ఆయన మాటలు ఆలోచింపజేసి ఆకర్షితుడిని చేశాయి. ఆయన మాటలు కరుకుదనం ఉంటాయి. అదే సమయంలో సౌమ్యులు కూడా.. అలాంటి వ్యక్తి మరణం బాధాకరం. నేటి తరం ఆయన జీవనాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి.

- మోహన్‌కుమార్ రాజు, తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్, అధ్యక్షులు

బహుముఖ ప్రజ్ఞశాలి సురవరం

సురవరం సుధాకర్ రెడ్డి బహుముఖ ప్రజ్ఞశాలి. ఆయన పోరాట స్ఫూర్తి యువ కమ్యూనిస్టులకు స్ఫూర్తిదాయకం. ఆయన ఆలోచనా విధానం అనుసరనీయం. సమయం దొరికినప్పుడల్లా పుస్తకాలు చదివే ఆయన నిత్య విద్యార్థి. సమాజాన్ని శోధించి, అనేక పరిస్థితులను పరిశోధించి సరైన మార్గనిర్దేశం చేసే గొప్ప వ్యక్తిత్వం ఆయన సొంతం. అన్ని గుణగణాలున్న ధృవతార మరణం బాధాకరం. అభ్యుదయవాది, ప్రజాస్వామ్యవాదులకు తీరని లోటు.

- పి.హరినాథ్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

చాక్పీస్ పోరాటంతో ఉద్యమాల్లోకి..

సురవరం సుధాకర్ రెడ్డి కర్నూలు జిల్లా పాఠశాలల్లో చాక్పీసుల కొరత కారణంగా చేపట్టిన పోరాటం ఉద్యమాల వైపునకు పునాది పడింది. పుట్టుకతోనే భూస్వామి కుటుంబంలో జన్మించిన ఆయన అభ్యుదయ భావాలను పునికిపుచ్చుకుని ఉద్యమాలు నడిపారు. వారి తండ్రి స్వాతంత్రోద్యమకారుడు కూడా. ఆ నాటి నుంచి దేశ, రాష్ట్ర రాజకీయాల్లో సురవరంది ప్రధాన పాత్ర. నల్గొండ జిల్లా నుంచి రెండు సార్లు ఎంపిగా ఎన్నికై ప్రధాన అంశాలను పార్లమెంటులో గళం వినిపించారు. కమ్యూనిస్టు పార్టీలో అనేక బేదాభిప్రాయాలు ఏర్పడ్డప్పుడు సానుకూల దృక్పతంతో పరిష్కరించి కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలిచారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా నిర్మాణంలో ఆయన పాత్ర చెరగని ముద్ర. అలాంటి మహానాయకుడి మరణం కమ్యూనిస్టులు, వామపక్ష, అభ్యుదయ వాదులకు తీరని లోటు.

- ఎ.రామానాయుడు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

సురవరం జీవతం స్ఫూర్తిదాయకం

ఎంతటి సమస్యనైనా ఓర్పు, నేర్పుతో సుధీర్ఘ ఆలోచనతో చక్కటి పరిష్కారం చూపగల నేర్పరి సురవరం సుధాకర్ రెడ్డి. ఆయన జీవితం స్ఫూర్తిదాయకం. గడ్డు పరిస్థితులెన్నెదురైనా బుద్ధిబలంతో సమయస్ఫూర్తితో ఎదర్కొని మార్గనిర్దేశం చేయగల నేర్పరాయన. అలాంటి గొప్ప వ్యక్తి మరణం అభ్యుదయ వాదులు, కమ్యూనిస్టులకు, ప్రజాస్వామ్యవాదులకు తీరని లోటు.

- పిల్లపాలెం దేవేందర్ రెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు

తప్పును తప్పని ఖండించే నైజం

సౌమ్యస్వభావంతో పాటు తప్పునుతప్పని ఖండించి, నిర్మొహమాటంగా ఎదురించే తత్వం సురవరం సుధాకర్ రెడ్డి సొంతం. ఉమ్మడి రాష్ట్రంలో అనేక సందర్భాల్లో ఆయన ఉద్యమ పోరాటాలు అజరామరం. పార్టీని క్షేత్ర స్థాయి నుంచి విస్తరించడానికి ఆయన చేసిన కృషి ఎనలేనిది. సుధాకర్ రెడ్డితో కలిసి పని చేసిన రోజులు గుర్తు చేసుకుంటే చెరిగిపోని అనుభవాలెన్నో ఎన్నెన్నో. అనేక సందర్భాల్లో ప్రతికూల పరిస్థితులను ఎదురొడ్డి నిలబడి కలిసి పోరాడిన సందర్భాలు నేటికీ గుర్తొస్తున్నాయి. కమ్యూనిస్టు ఉద్యమాల పునర్నిర్మాణానికి ఆయన వేసిన పునాదులు ఎంతో బలమైనవి. సుధాకర్ రెడ్డి లాంటి ఉద్యమ ధ్రువతార మన మధ్య లేకపోవడం బాధాకరం. ఆయన పోరాట స్ఫూర్తి నేటి యువతరానికి ఆదర్శం

- తులసేంద్ర, సిపిఐ సీనియర్ నాయకులు

నిత్య విద్యార్థి..

సురవరం సుధాకర్ రెడ్డితో నేరుగా సంబం ధాలు లేకపోయినా.. ఆయన నిత్య విదార్థిగా ఉండేవారని వింటుండే వాడిని. అనేక సందర్భాల్లో ఆయన ప్రసంగాలు వింటుండేవాడిని. ఎస్వీ యూనివర్సిటీలో విద్యార్థి సంఘం నాయకుడిగా పని చేసినప్పుడు సుధాకర్ రెడ్డి నాయకత్వాన్ని ఒక పిచ్చిగా ఫాలో అవుతుండేవాడిని. అప్పటి నుంచే ఆయన అభిమానిగా ఉండేవాడిని. ఆయన మరణం బాధకరం. అలాంటి గొప్పనేత మన మధ్య లేకపోవడం నన్ను తీవ్రంగా కలచివేసింది.

- డాక్టర్ కె.వి.రమణ, అభ్యుదయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు

సురవరంది గొప్ప వ్యక్తిత్వం

సురవరం సుధాకర్ రెడ్డిది గొప్ప వ్యక్తిత్వం. ఆయన ఉమ్మడి జిల్లా నిర్మాణంలో ఆయన పాత్ర ఉంది. సౌమ్యులు, సమస్య ఏదైనా పరిష్కరించ గల సమర్థుడు. ఆయన రాజకీయ జీవనం పలువురికి స్ఫూర్తిదాయం. యువకమ్యూనిస్టులు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని పోరాటాలు సాగించాలి. సుధాకర్ రెడ్డి లేని లోటు తీరనిది.

- బుసగాని లక్ష్మయ్య, సిపిఐ సీనియర్ నాయకుడు

అంతర్జాతీయ పరిణామాలపై పట్టున్న గొప్ప వ్యక్తి

అంతర్జాతీయ పరిణామాలపై అనర్గళంగా మాట్లాడగలిగే గొప్ప వ్యక్తి సుధాకర్ రెడ్డి. ఉన్నత జీవితం గడిపిన మహా నాయకుడు ఆయన. తరతరాలుగా వచ్చిన ఆస్తిని విద్యార్థి యువజన సంఘాల ప్రయోజనార్థం విరాళంగా ఇవ్వడం ఆదర్శనీయం.

- వందవాసి నాగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి

సుధాకర్ రెడ్డి సౌమ్యులు

సుధాకర్ రెడ్డి మాట స్పష్టంగాను, సూటిగాను ఉంటుంది. ఆయన అంత సౌమ్యులు కూడాను. సుధాకర్ రెడ్డి తండ్రి స్వాతంత్ర్య సమరయోధులు. నిత్యం ప్రజల్లో ఉండే వారు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం. 1975లో దేశంలో ఎమర్జెన్సీ విధించినప్పుడు సిపిఐ భిన్నంగా ఆలోచించి సమర్థించింది. మతోన్మాద శక్తులను దేశం అణచివేతకు ఆనాటి నుంచి కృషి ఉంది. సుధాకార్ రెడ్డి లాంటి వారి ప్రసంగాలు నన్ను ఆలోచింపజేశాయి. ప్రత్యేక తెలంగాణ అంశాన్ని సిపిఎం వ్యతిరేకిస్తే సిపిఐ సమర్థించింది. సుధాకర్ రెడ్డి లాంటివాళ్ళు ఆనాడు కీలక భూమిక పోషించారు. తెలంగాణ ప్రాంతస్త్రఅనేక సమస్యలు దృష్టిలో ఉంచుకునే గొప్ప ఆలోచనలు చేశారు. అలాంటి సంస్కారవంతమైన నేతలకు ఇవాళ అర్పించడం అంటే వారి నుంచి స్ఫూర్తి పొందడమే.

- సీనియర్ జర్నలిస్టు రాఘవ శర్మ

సురవరం ప్రసంగాలకు ఆకర్షితుడయ్యాను..

సురవరం సుధాకర్ రెడ్డి అంతర్జాతీయ, జాతీయ అంశాలను అనర్గళంగా మాట్లాడగలరు. అనంతపురంలో లా చదువుతున్న రోజుల్లో ఆయన ప్రసంగం తొలిసారి విన్నాను. అక్కడితో ఆకర్షితుడై హైదరాబాద్‌లో ఆయనతో తొలిసారి పరిచయం ఏర్పడింది. అప్పటి నుంచి కమ్యూనిస్టు పార్టీలో పని చేశాను. ఆ తరువాత జడ్జిగా ఎంపికైన సందర్భంలో ఆయన వెన్నుతట్టి ప్రోత్సహించారు. ఆయనతో ఆనాటి మధురానుభూతి నేటికీ గుర్తున్నాయి. గొప్పమానవతా వాది. ఆయనను ఆదర్శంగా తీసుకొని నేటి యువ కమ్యూనిస్టులు రాణించాలి. సురవరం మరణం బాధకరమని, తీవ్ర లోటు.

- గుర్రప్పనాయుడు, రిటైర్డ్ జడ్జ్

అంగరంగ వైభవంగా గణేష్ తరలింపు

విశాలాంధ్ర -ముత్తుకూరు: మండలం లోని పిడతా పోలూరు పంచాయతీ జంగాల కండిగ నుంచి గణేషుని విగ్రహాన్ని అంగరంగ వైభవంగా నిమజ్జనానికి ఆదివారం తెల్లవారుజామునతరలించారు. 11రోజులుగా గ్రామంలో చవితి ఉత్సవాల్లో భాగంగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జంగాల కండ్రిగలు పూల తోటలు ఎక్కువగా ఉంటాయి, అలాగే ప్రత్యేక అలంకరణలు కూడా ఆలయాల్లో ఉత్సవాల్లో చేయ డం ఎక్కువ మంది ఈ గ్రామంలోనే ఉన్నారు. దీంతోగణేశుని విగ్రహం ప్రత్యేక పూల అలంకరణతో ఆకట్టుకుంది. యువత ఉత్సాహంగా బోలో గణేష్ మహారాజ్ కి జై అంటూ ఉరకలెత్తించారు. బాణా సంచాలు, తప్పెట్లు, తాళాలతో దారి పొడవునా సందడి చేశారు. కృష్ణపట్నం తీరంలో అట్టహాసంగా నిమజ్జనం చేశారు. ఉభయకర్తలుగా మాజీ ఎంపీటీసీ సభ్యులు పెళ్లకూరు వెంకటరమణయ్య, పెళ్లకూరు వెంకటేశ్వర్లు వ్యవహరించారు.

అన్నదాత పోరును జయప్రదం చేయండి: ప్రసన్నలక్ష్మి

విశాలాంధ్ర -ఆత్మకూరు: ఆత్మకూరు నియోజకవర్గం వైయస్సార్సీపి మహిళ అధ్యక్షురాలు మరియు ఆత్మకూరు జడ్పీటీసీ సభ్యులు పెమ్మసాని ప్రసన్న లక్ష్మి మాట్లా డుతూ రాష్ట్రంలో యూరియా కొరత అధికంగా ఉంటే, దానికి తగ్గట్టుగా చర్యలు తీసుకుని ప్రణాళిక ప్రకారం రైతులకు ఎరువులు అందించాల్సిన ప్రభుత్వం,తమకు ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తుందని ఈ అన్యాయ ధోరణి మీద తొమ్మిదో తారీఖున ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు నియోజకవర్గ ఇన్చార్జి మరియు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల నిరసన కార్యక్రమం జరుగుతున్నదని ఆత్మకూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ప్రసన్న లక్ష్మి పిలుపునిచ్చారు.రైతు సమస్యలపై జరిగే అన్నదాత పోరు కార్యక్రమంలో నియోజకవర్గం మహిళలు,రైతులు, కూలీలు, రైతు పక్షవాదులు, వైసిపి నాయకులు, రైతు విభాగం నాయకులు, ప్రజాప్రతి నిధులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రాంబాబుని ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయులు

విశాలాంధ్ర- కందుకూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్గా నియమితులైన పోకూరు రాంబాబు ను ఆదివారం వారి నివాసమందు ఉపాధ్యాయు లు ఘనంగా సన్మానించారు. కందుకూరి సుబ్బనాచారి, సంగా మహేంద్ర, చల్లా బ్రహ్మయ్య, వేమా వెంకటేశ్వర్లు,చంద్రశేఖర్ లు అభినందనలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ విద్య అభివృద్ధిలో క్రియాశీలకంగా ఉండాలని అన్నారు.రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యాశాఖ ఉన్నతంగా పనిచేస్తుందని ప్రాథమిక స్థాయిలో పునాది అక్షరాస్యత, సంఖ్యా భావనలు, రెమిడీయల్ టీచింగ్ ద్వారా అభ్యసన సామర్థ్యాలు, విద్యా లక్ష్యాలు, సాధించాలని ఈ సందర్భంగా రాంబాబు తెలియజేశారు.

అన్నదాత పోరును జయప్రదం చేయండి

వైయస్సార్సీపి కందుకూరు మండల అధ్యక్షుడు ఈదర రమేష్ పిలుపు

విశాలాంధ్ర-కందుకూరు: రైతు సమస్యలపై కూటమి ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందని అన్న దాతపట్ల నిర్లక్ష్యంతో ఉన్న ప్రభుత్వం కళ్ళు తెరిపించేం దుకు మరియు రాష్ట్రంలో యూరియా సరఫరా పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున తీరుకు నిరసనగా తొమ్మిదో తారీఖున కందుకూరు ఆర్డీవో కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో రైతు నిరసన కార్యక్రమం జరుగుతున్నదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కందుకూరు మండల అధ్యక్షులు ఈదర రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతు సమస్యలపై జరిగే అన్నదాత పోరు కార్యక్రమంలో కందుకూరు మండల రైతులు, కూలీలు, రైతు పక్షవాదులు, వైసిపి నాయకులు, రైతు విభాగం నాయకులు, ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సకాలంలో రైతులందరూ హాజరుకావాలని కోరారు. ఉదయం 10 గంటలకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి రైతులు శాంతియుత ర్యాలీగా సబ్ కలెక్టర్ కార్యాలయం చేరుకుని వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు.

పెంచలకోనలో విశేష హెూమం శేషవాహన సేవ



విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలోని పెంచలకోన క్షేత్రం నందు పవిత్రోత్సవములు సందర్భంగా స్వామి వార్లకు ఉదయం. చతుస్థా నార్చన-వేద,దివ్య ప్రబంధపారాయ ణలు విశేషహెూమము, శేష వాహన సేవ, శ్రీ వార్లకు స్నపన తిరుమంజ నం, ప్రాయశ్చిత్త హెూమం, మహా పూర్ణాహుతి, నివేదన, శాతూమురై, మహా కుంభ ప్రోక్షణ గోష్టి ఆలయ ప్రధాన అర్చకులు, వేద పండితుల మంత్రోత్సారుణాలతో అత్యంత వై భవంగా నిర్వహించడం అయినది. ఆదివారం చంద్రగ్రహణం కారణంగా మధ్యాహ్నం 3.00 గం లకు ఆల యము మూసివేసి తిరిగి సోమవారం ఉదయం 9 గం లకు తెరచి స్వామి వార్లకు జరుగు పూజా కైంకర్యములు యధావిధిగా నిర్వహించడం జరిగిందని ఆలయ ఉపకమీషనర్ మరియు కార్యా నిర్వాహణాధికారి పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి తెలిపారు.

తైక్వాండో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందింపజేస్తుంది

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం బిట్రగుంట రైల్వే ఇన్స్టిట్యూట్ లో ఇంటర్ నేషనల్ మాస్టర్ ఇ.రవిగన్ ఆధ్వర్యంలో తైక్వాండో విద్యార్థులకు బెల్ట్ టెస్ట్ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగావిచ్చేసిన స్థానిక ఎస్సై ఎన్.ప్రభాకర్ రావు, దగదర్తి ఎస్సై జంపాని కుమార్ మాట్లాడుతూ తైక్వాండో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిప చేస్తుందని క్రమశిక్షణతో నేర్చుకోవాలని అన్నారు. .బిట్రగుంట వాకర్స్ మాజీ గౌరవ అధ్యక్షులు ఎన్.శ్రీనివాసులు యాదవ్, స్పర్జన్ రాజు, రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి గోవిందరాజులు మాట్లాడుతూ వ్యక్తిగతంగా ,సామాజికంగానే కాకుండా ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలో అవకా శాలకు తైక్వాండో ఉపయోగ పడుతుందన్నారు. 23 మంది విద్యార్థులకు బెల్ట్ టెస్ట్ నిర్వహించగా వారిలో ప్రతిభను ప్రదర్శించిన 8 మందికి డబుల్ ప్రమోషన్ లభించింది. అనంతరం ముఖ్య అతిథులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు , వారి తల్లిదండ్రులు స్థానికులు తదితరులు ఉన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

విశాలాంధ్ర - ఉలవపాడు :మండల పరిదిలోని భీమవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావు ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవాన్ని వినూత్నంగా జరిపారు. విద్యార్థులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉపాధ్యాయుల పాత్రలలో పాఠశాలను నిర్వహించడం, విద్యార్థులకు పాఠాలను బోధించారు. ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యా ర్థులు ఏర్పాటు చేసి నిర్వ హించిన సభా కార్యక్రమంలో మొదటగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయు లను సన్మానించి బహుమతులను అందజేశారు తర్వాత గౌరవ ప్రధానో పాధ్యాయులు బండి సుబ్బారావు మరియు ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన బయాలజీ టీచర్ మేడ॰కొండ భాస్కర్ ను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యా ర్థుల తో పాటు ఉపాధ్యాయులు టి శివరావు, దార్ల అంకయ్య, వి శ్రీధర్, ఎస్ డి మస్తాన్ వలి జి హేమలత, ఏ చిట్టిబాబు సుబ్బారావు సిబ్బంది హనుమంతరావు బుజ్జయ్యలు పాల్గొన్నారు.

తప్పిపోయిన వృద్ధురాలు



విశాలాంధ్ర-కలువాయి: కలువాయి మండలంలోని పెన్నబద్వేల్ గ్రామానికి చెందిన మేక వీరమ్మ (78) ఈ నెల 4 న ఇంటి వద్ద నుంచి కలువాయి దాకా వెళ్లి వస్తానని 10 గంటలకు వెళ్లి ఇంక ఇంటికి తిరిగిరాలేదు అని మేక హజరత్ బాబు ఫిర్యాదు మేరకు కలువాయి పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారూ.ఆమె ఆచూకీ తెలిస్తే 9440700009 కలువాయి పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ ఐ కోటయ్య తెలిపారు.

అన్నదాత పోరును జయప్రదం చేయండి

విశాలాంధ్ర- వలేటివారి పాలెం.రాష్ట్రంలో బస్తా యూరియా కోసం మండుటెండలో అన్నదాతలు నరకయాతన అనుభవిస్తుంటే కూటమి ప్రభుత్వం తమకు ఏమి పట్టదు అన్నట్టుగా వ్యవహరిస్తుందని దీనికి నిరసనగా తొమ్మిదో తారీఖున కందుకూరు ఆర్డీవో కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో రైతు నిరసన కార్యక్రమం జరుగుతున్నదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వలేటివారిపాలెం మండల అధ్యక్షులు అనుమోలు లక్ష్మీనరసింహం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రైతు సమస్యలపై జరిగే అన్నదాత పోరు కార్యక్రమంలో వలేటి వారి పాలెం మండల రైతులు, కూలీలు, రైతు పక్షవాదులు, వైసిపి నాయకులు, రైతు విభాగం నాయకులు, ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఉదయం 10 గంటలకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి రైతులు శాంతియుత ర్యాలీగా సబ్ కలెక్టర్ కార్యాలయం చేరుకుని వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు.

కూటమి ప్రభుత్వం హామీలను నెరవేర్చుతోంది

విశాలాంధ్ర -ముత్తుకూరు: ఎన్నికల్లో కూటమిగా ఏర్పడిన టిడిపి, బిజెపి బిజెపి, జనసేన ఓటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుతోందని ఇచ్చిన ప్రతి హామీని పూర్తిగా చేయడం జరుగుతుందని పూర్తిగా చేయడం జరుగుతుందని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. ఆదివారం ఆదివారం తోటపల్లి గూడూరు మండలంలోని సౌతాములూరు పంచాయతీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులను కొనసాగిస్తూ ,ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, పేద బడుగు బలహీన వర్గాలకి అందుబాటులో ఉంటూ, ప్రజలకు ఏ కష్టం వచ్చి నా మేమున్నామంటూ కూటమి లో భాగంగా జనసేన పార్టీ గ్రామపంచాయతీలలో పర్యటిస్తూ ,ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ నేడు సౌత్ పాములూరు అరుంధతి వాడనందు మురుగు కాలువలను పరిశీలించారు. మీరు నిలబడి దోమల కారణంగా అంటూ రోగాలు ప్రభలే అవకాశం ఉన్నందున వారి యొక్క కోరిక మేరకు పంచాయతీ కాలువల్లో బ్లీచింగ్ చల్లించడం జరిగింది. మా అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీసుకున్నటువంటి శాఖలలో ప్రధానమైనది పంచాయతీ రాజ్ శాఖ అందులో భాగంగా గ్రామపంచాయతీలు ప్రజలకు చేరువలో ఉండి ప్రజలను కంటికి రెప్పలాగా కాపాడడంతో పాటు పంచాయతీల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ పంచాయతీలకు నిధులను తీసుకువస్తూ పల్లెటూర్లు పట్టుకొమ్మల్లాగా ఉండాలని అటువంటి ఆలోచనతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సందూరి శ్రీహరి, వంగి పుడి చెంచు క్రిష్ణయ్య, బొజ్జా లోకేష్,ముద్దు మహెష్, తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిరావుకి రాష్ట్రస్థాయి ఉత్తమ సేవా పురస్కారం

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రం డైరక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రిరావుకు ప్రజా సంకల్ప వేదిక సంస్థ కడప శ్రీహరి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రస్థాయి ఉత్తమ సేవా పురస్కారం ప్రజా సంకల్పవేదిక రాష్ట్రచైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రహైకోర్ట్ న్యాయవాది మదిరె రంగసాయి రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రంగసాయిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రపతిఅవార్డ్ గ్రహిత డాక్టర్ సింహాద్రిరావుకు తమ సంస్థద్వారా సేవా పురస్కారం అందించటం అదృష్టంగా బావిస్తున్నామని మూడు దశాబ్దాలకాలంగా హెచ్.ఐ.వి ఎయిడ్స్ మరియు అనాథలకు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారం అందజేశామన్నారు. అవార్డ్ గ్రహిత కట్టిపలి సింహాద్రి రావు మాట్లాడుతూ అవార్డులు వృత్తిపట్ల మరింత బాధ్యత పెంచుతాయని, జీవితాంతం నిరాశ్రయులకు ఇలాగే సేవ చేస్తానని, అవార్డు అందజేసిన ప్రజా సంకల్పవేధిక వారికి ధన్యవాదాలు తెలిపారు.

నూతన 108ను ప్రారంభించిన డాక్టర్ శకుంతల

విశాలాంధ్ర-కందుకూరు: అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ 108 అంబులెన్సును రీజనల్ మేనేజర్ విజయ్ కుమార్ సూచనల మేరకు ఏరియా హాస్పిటల్ సూపరడెంట్ డాక్టర్ శకుంతల శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవ్య హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో కొత్త అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ అంబులెన్సు ను కందుకూరు డివిజన్‌కి ఇవ్వడం జరిగింది అని అన్నారు. అత్యవసర సమయంలో 108 అంబులెన్సు ని ప్రజలు వినియోగించుకోవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ వెహికల్ సూపర్వైజర్ ప్రభాకర్, డివిజన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ హరిబాబు, హాస్పటల్ సిబ్బంది,108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న చీదరాల చెన్నయ్య

విశాలాంధ్ర - నెల్లూరు టౌన్: సెప్టెంబర్ 5వ తేది శుక్రవారం నాడు ఉపాధ్యాయ దినోత్సవం సందర్బంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యా శాఖామంత్రి నారా లోకేష్‌లు, ఉపాధ్యాయుడుకవి, రచయిత, డాక్టర్ చీదరాల చెన్నయ్య పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు విద్య తో పాటు వారి సర్వతో ముఖాభివృద్ధికి విశేష సేవలు అందించినందుకు గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రం, మొమెంటోతో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును బహూకరించి ఘనంగా సత్కరించరు.

దివ్యాంగ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక టీవీఎస్ కళ్యాణ సదన్ నందు దివ్యాంగ ఉపాధ్యాయులకు సన్మాన సభను సమదృష్టి క్షమతా వికాసం మరియు అనుసంధారమండలి నెల్లూరు శాఖ ఆధ్వర్యంలో జరిగింది.నెల్లూరు జిల్లాలో వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న దివ్యాంగ ఉపాధ్యాయులకు సన్మానము జరిగింది. ఈ సందర్భంగా వి ఆర్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ కె అశోక్ రావు మాట్లాడుతూ సమదృష్టి సమతా వికాసం కోసం సక్షమ్ పనిచేస్తుందన్నారు. భారత ప్రాచీన చరిత్రలో అష్టావక్ర మహర్షి స్వామి సురదాస్ లు దివ్యాంగులైనప్పటికీ తమదంటూ ప్రత్యేకమైన మేధాశక్తిని ప్రపంచానికి తెలియజేశారన్నారు. జ్ఞాన శక్తిని తమ సంకల్ప బలంతో ఆత్మ నిర్భర వ్యక్తులగా సమాజంలో జీవించడం అభినంద నియమన్నారు. వి ఎస్ యూనివర్సిటీ ఆచార్యులు డాక్టర్ బి.ఎస్ భగవాన్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో మారుమూల ప్రాంతం లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మించి ఉపాధ్యాయ వృత్తిలో అంచలంచెలుగా ఎదిగి భారతదేశ అధ్యక్షుడు అయిన సందర్భంగా భారతీయులందరూ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఆయన జయంతి సందర్భంగా జరుపుకోవడం, ఈ సందర్భంగా దివ్యాంగ ఉపాధ్యాయులు లను సత్కరించుకోవడం ఆయనను స్మరించుకోవడమే నని పేర్కొన్నారు. సాధ్యం కాదనిది సుసాధ్యం చేయడమే దివ్యాంగుడైన తనకు కూడా వర్తిస్తుందన్నారు. చరిత్రలో పైథాగర సిద్ధాంతం పేరుతో గణిత శాస్త్రం చదువుకుంటున్నామని కానీ రెండో శతాబ్దం నుంచి బౌద్ధాయన మహర్షి నిర్వచించిన సిద్ధాంతాన్ని మనము మరిచామని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ ఉపాధ్యాయులందరూ భారతీయ సిద్ధాంతాలను గుర్తించి రాబోయే తరాలకు అందించాలన్నారు. మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ పర్సన్ లను దివ్యాంగులుగా ప్రజలందరిచే పిలిపించడం పట్ల ఆయన అభినందనీయుడు అన్నారు. ఈ దివ్యాంగ ఉపాధ్యాయులు ఆయా పాఠశాలలో విద్యార్థులను అత్యుత్తమంగా భావి భారత పౌరులుగా తీర్చి దిద్దుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సక్షం అనుసంధాన మండలి నాయకులు చెంచురామయ్య జ్యోతిర్మయి చక్రపాణి ఏ హరిబాబు జె సురేష్ టి ఏడుకొండలు ఎన్ రంగయ్య బాల సుబ్రమణ్యం పాల్గొన్న ఈ కార్యక్రమంలో 50 మందికి పైగా దివ్యాంగ ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించారు.

మహా పూర్ణాహుతితో ముగిసిన

శ్రీ పద్మావతి అమ్మవారి పవిత్రోత్సవాలు

విశాలాంధ్ర-తిరుపతి:తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మూడు రోజులపాటు జరిగిన పవిత్రోత్సవాలు ఆదివారం మహాపూర్ణాహుతితో ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా చివరిరోజు ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం శాస్త్రోక్తంగా మహాపూర్ణాహుతి, శాంతి హెూమం, కుంభప్రోక్షణ, నివేదన చేపట్టారు. ఉదయం 10 నుండి 11.30 గంటల వరకు శ్రీకృష్ణ స్వామి ముఖ మండపంలో అమ్మవారితో పాటు శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్ కు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఆ తర్వాత చక్రత్తాళ్వార్‌ను పల్లకీపై ఊరేగింపుగా పద్మపుష్కరిణి వద్దకు తీసుకెళ్లి శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. చంద్రగ్రహణం సందర్భంగా మధ్యాహ్నం 2.15 గంటలకు ఆలయ తలుపులు మూసివేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్, ఏఈఓ శ్రీ దేవరాజులు, ఆలయ అర్చకులు శ్రీ బాబుస్వామి, సూపర్డెంట్లు శ్రీ రమేష్, శ్రీమతి శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ చలపతి, శ్రీ సుభాష్ , విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

చిప్పలేరులో గుర్తు తెలియని శవం

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలోని జడగోగుల - జువ్వల దిన్నె గ్రామాలమధ్యఉన్నచిప్పలేరు వాగు బ్రిడ్జికింద కొద్దిదూరంలో ఆదివారం గుర్తుతెలియని వ్యక్తి శవం నీళ్లలో కొట్టుకొని వచ్చినట్లు బిట్రగుంట ఎస్సై నక్కప్రభాకర్ తెలిపారు. .స్తానిక రెవెన్యూ అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు తన సిబ్బందితో సదరు ప్రదేశానికి వెళ్ళి శవాన్ని వెలికితీసి పరిశీలించగా సదరు వ్యక్తి సుమారు 45-55 సంవత్సరాల వయస్సు కలిగిన కుడిచేతి పై నాగులూరి సిగయ్య -సుశీలమ్మ అనుపేర్లు పచ్చబొట్లు ఉన్నాయన్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర-కందుకూరు: గురుపూజోత్సవం సందర్భంగా ఆదివారం నాగార్జున పబ్లిక్ స్కూల్ నందు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులు అరుణ తెలుగు పండిట్ రాధ యూకేజీ మదర్ టీచర్ ను స్కూల్ ప్రిన్సిపల్ ప్రకాష్ డైరెక్టర్ శాలిని రెడ్డి ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు ఈ

తలారి అంత్యక్రియలకు నగదు అందలేదు

విశాలాంధ్ర- కలువాయి: కలువాయి మండలంలోని కేశమనేని పల్లి కి చెందిన అచ్చుమ్మ రెవెన్యూ గ్రామ తలారిగా పనిచేస్తూ ఈనెల 5 న మృతి చెందింది. అయితే తలారి అచ్చుమ్మ అంత్యక్రియలకు గ్రామ రెవెన్యూ అధికారీ హజరత్తయ్యా 2వేలు ఇచ్చి వెళ్ళిపోయారని , రెవెన్యూ జీవో ఎంఎస్ 145 ప్రకారం 15000 నుంచి 25000 లోపల నగదు అంతిక్రియలకు అందిస్తారని మృతిచెందిన తలారి అచ్చుమ్మ కూతురు పుల్లమ్మ తెలిపారు. గ్రామ రెవెన్యూ అధికారి హజరత్తయ్య ఈ విషయం పట్ల అడగగా సమాధానం దాటవేసి వెళ్లిపోయారని ఆమె వాపోయారు.కలువాయి తహశీల్దార్ కి ఫోన్ చేసిన స్పందించలేదని తెలిపారు.

ఎమ్మెల్సీని కలిసిన పెర్నెటి కోటేశ్వర రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రాంజీ నగర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయంలో లివైఎస్ఆర్సిపి రాష్ట్ర పరిశీలకునిగా నియమితులైన వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి పెర్నెటి కోటేశ్వర రెడ్డివైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తో పాటు పలువురు వైసీపీ నేతలు కోటేశ్వర రెడ్డికి అభినందనలు తెలియజేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో సర్వేపల్లి, మరియు ఆత్మకూరు నియోజక వర్గాల రాష్ట్ర పరిశీలకునిగా నన్ను నియమించడం ఎంతో సంతోషంగా ఉందని పేర్నెటి కోటేశ్వర్ రెడ్డి తెలిపారు.వైయస్ జగన్మోహన్ రెడ్డి అదేశానుసారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం చేస రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి మళ్లీ ఈ రాష్ట్రానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుంటామని తెలిపారు.